విజయానికి సమష్టిగా కృషి చేద్దాం

బియ్యపు మధుసూదన్ రెడ్డి

శ్రీకాళహస్తి: పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పేర్నాటి శ్యాం ప్రసాద్ రెడ్డి, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించడమే లక్ష్యంగా అందరూ సమష్టిగా పనిచేయాలని బియ్యపు మధుసూదన్ రెడ్డి అన్నారు. బుధవారం శ్రీకాళహస్తి వైఎస్సార్ సీపీ కార్యాలయంలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమ పథకాలను సమపాళ్లలో అమలు చేస్తున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి అండగా నిలవాలని కోరారు. జగనన్న బలపరిచిన శ్యాంప్రసాద్‌రెడ్డిని గెలిపించుకోవడంతో పట్టభద్రుల వాణిని శాసన మండలిలో వినిపించవచ్చన్నారు. అలాగే ఓటర్లందరికీ బ్యాలెట్ నమూనా, ఓటు వినియోగంపై అవగాహన కల్పించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల ఇన్‌చార్జి మిద్దెల హరి ఆధ్వర్యంలో అందరూ ఈ ఎన్నికల ప్రచారంలో పాల్గొనాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తీశ్వర దేవస్థానం చైర్మన్ అంజూరు శ్రీనివాసులు, ఆప్కో మాజీ డైరెక్టర్, ఎమ్మెల్సీ ఎన్నికల ఇన్‌చార్జి మిద్దెల హరి, గుమ్మడి బాలకృష్ణయ్య, లోకేష్ యాదవ్, సిరాజ్‌బాషా, వయ్యాల కష్టారెడ్డి, పూల కృష్ణయ్య, చింతామణి పాండు, కంట ఉదయ్ కుమార్, సెన్నిరు కుప్పం శేఖర్, కొల్లూరు హరినాయుడు, ఫజల్, సుమతి, సునీత సింగ్, సాగిరా బి, రేషేంద్ర మని, పులి రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి

పేర్నాటిని గెలిపించండి

శ్రీకాళహస్తి: ఎమ్మెల్సీ ఎన్నికల్లో పేర్నాటి శ్యామ్‌ప్రసాద్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి, గెలిపించాలని ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ కొర్ల వెంకట్ నారాయణ ముదిరాజ్ పిలుపునిచ్చారు. శ్రీకాళహస్తి ప్రెస్‌క్లబ్‌లో బుధవారం ఆయన మీడియా సమావేశం నిర్వహించి, మాట్లాడారు. రాష్ట్రంలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పాలన సాగుతుందన్నారు. మరిన్ని సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువకావాలంటే పెద్దల సభకు పేర్నాటిని పంపించాల్సిన అవసరం చాలా ఉందన్నారు. ముదిరాజ్ నాయకులు ధనుంజయ రెడ్డి, శేఖర్, రాజేంద్ర ప్రసాద్, ప్రసాద్, గురు స్వామి, చిన్న, శ్రీనివాసులు, రఘురామయ్య, గంగాధరం తదితరులు పాల్గొన్నారు.

భారీ మెజారిటీ అందించండి

ఏర్పేడు: ఎమ్మెల్సీ ఎన్నికల్లో పేర్నాటి శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి భారీ మెజారిటీతో గెలిపించాలని ఎమ్మెల్సీగా ఎన్నికైన సిపాయి సుబ్రమణ్యం కోరారు. బుధవారం రాత్రి ఏర్పేడు పంచాయతీలోని యాదవ వీధి, పల్లివీధి, శ్రీనివాసనగర్, బజారు వీధిలో ఎన్నికల ప్రచారం చేశారు. ఆయన మాట్లాడుతూ వైఎస్సార్ సీపీతో అభివృద్ధి సాధ్యమన్నారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చేస్తున్న అభివృద్ధిని చూసి పేర్నాటిని గెలిపించాలని అభ్యర్థించి కరపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల ఇన్‌చార్జి గున్నేరి కిషోర్ రెడ్డి, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు నల్లపాళెం శివయ్య, నాయకులు జల్లు కృష్ణయ్య దామోదరంరెడ్డి, చెంచుబాబు, దశరథరామిరెడ్డి, రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

జోరుగా ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం

బుచ్చినాయుడుకండ్రిగ: ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ బలపరిచిన అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ అరణి విద్యానాథరెడ్డి కోరారు. ఆయన బుధవారం సీర్పాకోట, కాంపాళ్లెం, బుచ్చినాయుడుకండ్రిగ గ్రామాలోలో ప్రచారం చేశారు. జిల్లా వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శులు జొన్నలగోపాల్‌రెడ్డి, ఉగ్గుమూడి గురునాథం, నాయకులు మునిరాజా, భాస్కర్‌రెడ్డి, ఇమామ్‌బాషా, కోటేశ్వరావు, తదితరులు పాల్గొన్నారు.

శ్యామ్‌ప్రసాద్ రెడ్డికి మద్దతుగా ప్రచారం

పిచ్చాటూరు: వైఎస్సార్ సీపీ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి పేర్నాటి శ్యామ్‌ప్రసాద్‌రెడ్డికి మద్దతుగా ఆ పార్టీ నాయకులు బుధవారం నాగలాపురం పంచాయతీలో ప్రచారం చేశారు. కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ అపరంజి రాజు, సచివాలయ మండల కన్వీనర్ మోహన్ మొదలి, నాయకులు చిన్నదొరై, కల్పన, సురేష్, దేశప్పన్ తదితరులు పాల్గొన్నారు.



నాగలాపురంలో ప్రచారం చేస్తున్న నాయకులు

అభివృద్ధిని చూసి ఓటు వేయండి

ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి వైఎస్సార్ సీపీ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి పేర్నాటి శ్యామ్ ప్రసాద్ రెడ్డిని గెలిపించాలని వైఎస్ఆర్‌సీపీ నాయకులు కోరారు. వారు బుధవారం హనుమంతాపురం, మాలగుంట, ఎస్ఎస్‌బీ పేట, పులికుంద్రం గ్రామల్లో ప్రచారం చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి కేవీ భాస్కర్ నాయుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి రిప్ సూధన్ రావు, మండల సచివాలయ కన్వీనర్ తొప్పయ్య, ఎంపీటీసీలు రమేష్ రాజు, శోభన్ బాబు, రామగిరి ఆలయ చైర్మన్ వెంకటేష్, నాయకులు మోహన్, చలపతిరాజు, శేఖర్, ఏసు, చంద్రన్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలే గెలిపిస్తాయి

వరదయ్యపాళెం: ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలే వైఎస్సార్‌సీపీ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపిస్తాయని మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితులు దామోదర్‌రెడ్డి తెలిపారు. ఆయన బుధవారం సంతవేలూరు, కళత్తూరు, తొండంబట్టు, సీఎల్ఎస్‌పల్లి గ్రామ పంచాయతీల్లో ప్రచారం చేశారు. పార్టీ మండల కన్వీనర్ నాయుడు దయాకర్‌రెడ్డి, మండల సచివాలయాల కన్వీనర్ చిన్నా, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు చంద్రారెడ్డి, మాజీ మండల కన్వీనర్ సుబ్రమణ్యం రెడ్డి, మాజీ సర్పంచ్ బొప్పన తిలక్‌బాబు, మండల యూత్ కన్వీనర్ వినోద్ యాదవ్, దేవాంగ సంఘం నాయకులు పృథ్వీ రవి, లక్ష్మణ్‌రెడ్డి, పరంధామరెడ్డి, దుడ్డు వేణు తదితరులు పాల్గొన్నారు.

పేర్నాటికి మద్దతుగా ప్రచారం

నారాయణవనం: వైఎస్సార్ సీపీ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి పేర్నాటి శ్యామ్‌ప్రసాద్‌రెడ్డికి మద్దతుగా పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు బుధవారం నారాయణవనం సచివాలయం 2 పారిధిలో ప్రచారం చేశారు. ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమాన్ని గుర్తించి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి శ్యామ్‌ప్రసాద్‌రెడ్డిని గెలిపించాలని అభ్యర్థించారు. మాజీ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి, ఎంపీపీ దివాకర్ రెడ్డి, మండల సచివాలయ కన్వీనర్ బాబు, డీసీసీబీ డైరెక్టర్ ఉరప్ప, వైస్ ఎంపీపీ శివ శంకర్, కో ఆప్షన్ సభ్యుడు మణిరెడ్డి, నాయకులు లక్ష్మణన్, పెద్దదొర, గురుస్వామి, నాధముని రెడ్డి, మోహన్, గణేష్ బాబు, మనోహర్, సారకాయలు, శ్రీనివాసన్ తదితరులు పాల్గొన్నారు.

అఖండ విజయం అందించాలి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం

సత్యవేడు : వైఎస్సార్ సీపీ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థులు పేర్నాటి శ్యామ్‌ప్రసాద్ రెడ్డి, పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డిని అఖండ మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం కోరారు. ఆయన బుధవారం సాయంత్రం బేరిశెట్టి కల్యాణ మండపంలో సత్యవేడు మండలానికి చెందిన ఎంపీటీసీలు, సర్పంచులు, జెడ్పీటీసీ, నాయకులు, పట్టభద్రులతో సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని వర్గాలకు అండగా ఉండేది వైఎస్సార్‌సీపీయేనన్నారు. నియోజకవర్గ పరిశీలకులు రమణారెడ్డి మాట్లాడుతూ మొదటి ఓటు ప్రాధాన్యతపై పలువురికి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ కే.సుశీల్‌కుమార్ రెడ్డి, మాస్టర్ స్కూల్ చైర్మన్ కే.చంద్రఖర్ రెడ్డి, సచివాలయ మండల కన్వీనర్ బి.సోమశేఖర్, సురుటపల్లి ఆలయ చైర్మన్ ఏవీఎం.బాలాజీ రెడ్డి, వైస్ ఎంపీపీ మునిరత్నం తదితరులు పాల్గొన్నారు.



హాజరైన ఎంపీటీసీలు, సర్పంచులు, పట్టభద్రులు



బ్యాలెట్ నమూనా చూపుతున్న ముదిరాజ్ నాయకులు



బీఎన్‌కండ్రిగలో ప్రచారం చేస్తున్న నాయకులు



ఏర్పేడులో ఎన్నికల ప్రచారం చేస్తున్న సిపాయి సుబ్రమణ్యం



పిచ్చాటూరు మండలం హనుమంతాపురంలో ప్రచారం చేస్తున్న నాయకులు



సంతవేలూరులో ప్రచారం చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



నారాయణవనంలో ప్రచారం చేస్తున్న పార్టీ నాయకులు

మహిళలే సమాజానికి మూల స్తంభాలు

నారాయణవనం : మహిళలే సమాజానికి మూల స్తంభాలని వైఎస్సార్ క్రాంతి పథం ఏపీఎం మమత పేర్కొన్నారు. నారాయణవనంలో బుధవారం మహిళా దినోత్సవం సందర్భంగా డ్వాక్రా సంఘాల సభ్యులకు ఆటల పోటీలను నిర్వహించారు. అనంతరం ర్యాలీ చేపట్టారు. కార్యక్రమాల్లో సీసీ నాగేంద్ర, సంఘమిత్రలు, డ్వాక్రా సంఘాల మహిళా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

శ్రీకాళహస్తి : పట్టణంలోని కొత్తపేటలో ఉన్న ఎన్జీవో హోమ్‌లో ఏపీ పంచాయతీ రాజ్ మినిస్టీరియల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సి.చెంచురత్నంయాదవ్, కార్యదర్శి నాగరాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మహిళలకు ఆటల పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులను అందజేశారు.పలువురిని ఘనంగా సత్కరించారు. అలాగే ఏపీఎస్ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో మహిళ దినోత్సవం నిర్వహించారు. బియ్యపు పవిత్రా రెడ్డి ఆధ్వర్యంలో మహిళ దినోత్సవం నిర్వహించారు. మహిళలకు చీరలు పంపిణీ చేశారు.

మహిళలకు సన్మానం

కేవీబీపురం: స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో బుధవారం మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని మహిళా ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ ఉద్యోగులు, సంఘమిత్రలను సన్మానించారు. వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ గవర్ల కృష్ణయ్య అధ్యక్షతన కట్ చేసి పంచిపెట్టారు. వైఎస్సార్ సీపీ జిల్లా మహిళా అధ్యక్షురాలు బొర్రా మాధవీరెడ్డి, ఎంపీపీ మునిలక్ష్మి, జెడ్పీటీసీ మునెమ్మ, మహిళా ఉపాధ్యాయులు, సంఘమిత్రలను సన్మానించారు. కార్యక్రమంలో నందకుమార్, మూర్తి సుబ్బన్న, చిరంజీవి, అయ్యప్ప, హరిబాబు, జాకీర్, లోకేష్, మండల మహిళా అధ్యక్షురాలు రమాదేవి, కోటమంగాపురం ఎంపీటీసీ ఉష పాల్గొన్నారు.



శ్రీసిటీలో ఫాల్స్‌ప్లస్ పరిశ్రమలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకుంటున్న మహిళా ఉద్యోగులు

సప్తగిరి గ్రామీణ బ్యాంకులో..

బుచ్చినాయుడుకండ్రిగ: స్థానిక సప్తగిరి గ్రామీణ బ్యాంకులో బుధవారం మహిళా దినోత్సవాన్ని ఘనంగా జరిగింది. కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ నాగార్జున్, అసిస్టెంట్ మేనేజర్ ప్రతాప్‌కుమార్, ఐకేపీ ఏపీఎం ఇందిరమ్మ పాల్గొన్నారు.

మహిళా ఉద్యోగులకు కేంద్రంగా శ్రీసిటీ

వరదయ్యపాళెం: మహిళా ఉద్యోగులకు కేంద్రంగా శ్రీసిటీ విస్తరిస్తోందని అకార్డ్ స్కూల్ ప్రిన్సిపాల్ బృంద త్యాగరాజన్, మమత సన్నారెడ్డి తెలిపారు. శ్రీసిటీలోని స్థానిక బిజినెస్ సెంటర్‌లో బుధవారం మహిళా దినోత్సవం నిర్వహించారు. వారు మాట్లాడుతూ లింగ వివక్ష చూపని శ్రీసిటీ పారిశ్రామిక సంస్థలను కొనియాడారు. పరిశ్రమల్లో పెద్ద సంఖ్యలో మహిళలను ప్రోత్సహిస్తున్న శ్రీసిటీ యాజమాన్యాన్ని అభినందించారు.

మహిళా ఉద్యోగులు, మహిళా భద్రతా సిబ్బంది మాట్లాడుతూ శ్రీసిటీ రాకతో తమ జీవితాల్లో కొత్త కాంతులు వచ్చాయని, దీనికి బాటలు వేసిన శ్రీసిటీ ఎండీ రవీంద్ర సన్నారెడ్డికి రుణపడి ఉంటామన్నారు. రాక్‌వర్త్, హావెల్స్, కెలాగ్స్, జెడ్‌టీటీ, యూనిఛామ్, ఏఎల్ఎఫ్, వైటల్ పేపర్స్, ఫాల్స్ ప్లస్, మోండలెజ్, భారత్ ఎఫ్ఐహెచ్, జెన్ లెనిన్, ఎవర్టన్ టీ, కేజీఐ దుస్తులు, ఎంఎస్ఆర్ గార్మెంట్స్, కోల్గేట్ పామోలివ్, ఆల్‌స్టోమ్ సహా పలు పరిశ్రమల్లో మహిళా దినోత్సవాన్ని వేడుకగా జరుపుకున్నారు.



బహుమతులు అందజేస్తున్న అరుణ



మహిళలను సన్మానిస్తున్న కృష్ణయ్య

ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

ఏర్పేడు: మండలంలోని రాజులపాళెం ఎస్టీ కాలనీలో యువనేస్తం అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. మహిళా దినోత్సవంపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. గ్రామంలోని మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో యువనేస్తం అసోసియేషన్ మండల కో-ఆర్డినేటర్ అరుణ, మహిళలు పాల్గొన్నారు.







మహిళలను సన్మానిస్తున్న గవర్ల కృష్ణయ్య, శ్రీసిటీ బిజినెస్ సెంటర్‌లో కేక్ కోసి సంబరాలు జరుపుకుంటున్న మహిళా ఉద్యోగులు, యూనిఫామ్ పరిశ్రమలో జరిగిన మహిళా దినోత్సవంలో మహిళా ఉద్యోగులు

క్లుప్తంగా

'మా నమ్మకం-నువ్వేజగన్' విజయవంతం చేయండి

శ్రీకాళహస్తి: నియోజకవర్గంలో ఈ నెల 18వ తేదీ నుంచి జరపనున్న మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి కుమార్తె బియ్యపు పవిత్రారెడ్డి అన్నారు. బుధవారం శ్రీకాళహస్తి పార్టీ కార్యాలయ ఆవరణలో ఏర్పేడు మండల సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులతో సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పేర్నాటి శ్యామ్ ప్రసాద్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించడానికి కృషి చేయాలన్నారు.

చురుగ్గా నాడు-నేడు పనులు



బుచ్చినాయుడుకండ్రిగ: మండలంలోని కల్లివెట్టు జెడ్పీ ఉన్నత పాఠశాలలో నాడు-నేడు పనులు చురుగ్గా జరుగుతున్నాయి. ఇక్కడ 6 నుంచి 10వ తరగతి వరకు 207 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. నాలుగు గదులు మాత్రమే ఉన్నాయి. ఈ క్రమంలో ప్రభుత్వం నాడు-నేడు కింద రూ.50 లక్షలతో ఆరు గదుల నిర్మాణం చేపట్టింది.

గోశాలకు గోవు, దూడ బహూకరణ

శ్రీకాళహస్తి: దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గోశాలకు గోవు, లేగ దూడను పట్టణానికి చెందిన పేర్ల.రమేష్ బాబు బహూకరించారు. వాటి నిర్వహణకు రూ.20,116 దేవస్థానానికి అందజేశారు.

కాజ్‌వే పనుల పరిశీలన

ఏర్పేడు: మండలంలోని కొత్తవీరాపురం వద్ద స్వర్ణముఖినదిపై నూతనంగా నిర్మిస్తున్న కాజ్‌వే పనులను బుధవారం వైఎస్సార్ సీపీ మండల ఇన్‌చార్జ్ గున్నేరి కిషోర్‌రెడ్డి పరిశీలించారు. గతంలో నిర్మించిన కాజ్‌వే దుస్థితికి చేరుకోవడంతో ప్రజల రాకపోకలకు ఇబ్బందులు పడుతుండేవారు. ఎమ్మెల్యే బియ్యపు మధుసూదనరెడ్డికి సమస్యలను విన్నవించారు. ఎమ్మెల్యే సూచనల మేరకు ప్రభుత్వం నుంచి నూతన కాజ్‌వే నిర్మాణానికి రూ.1.50 కోట్లు నిధులు మంజూరయ్యాయి. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు రాజేంద్ర, వెంకటేశ్వర్లు, చంటి, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

కన్నడ నటుడు దర్శన్‌కు సన్మానం

శ్రీకాళహస్తి: కన్నడ నటుడు దర్శన్‌ను శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి, కర్ణాటక రాష్ట్రం బొమ్మనహళ్లి ఎమ్మెల్యే సతీష్ రెడ్డి తిరుపతిలో మర్యాపూర్వకంగా కలిసి సన్మానించి, జ్ఞాపిక అందజేశారు.

అధ్వానంగా జంబుగోళం రోడ్డు



బుచ్చినాయుడుకండ్రిగ: మండలంలోని జంబుగోళం, జీఎస్‌కండ్రిగ, ఆర్‌అనంతాపురం, పూసలపల్లి, గ్రామాలకు వెళ్లే రోడ్డు గుంతలమయమైంది. కేటీరోడ్డు నుంచి జంబుగోళం గ్రామానికి నాలుగు కిలోమీటర్ల ఆర్‌అండ్‌బీ రోడ్డు ఉంది. భారీ వర్షాలకు దెబ్బతిని, గుంతలమయమైంది. గ్రామస్తులు నడవడానికి కూడా ఇబ్బంది పడుతున్నారు. రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని పలుమార్లు ఆర్‌అండ్‌బీ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని గ్రామస్తులు వాపోతున్నారు.

వైభవంగా రుద్రహోమం

తిరుపతి రూరల్: ముత్యాలరెడ్డిపల్లెలో నిర్మించిన గౌరీశంకర ఆలయ ప్రతిష్ఠ మహోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా బుధవారం గణపతి పూజ, పుణ్యాహవచనం, కలశస్థాపన, ప్రధాన దేవతల ఆవాహనం, అగ్ని ప్రతిష్టాపన, రుద్ర హోమం, దుర్గా హోమం, నవగ్రహ హోమం, సాయినాథ హోమం సకల పరివార దేవత హోమాలు, లఘు పూర్ణాహుతి, నైవేద్యం, నీరాజనం, మంత్ర పుష్పం కార్యక్రమాలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. సాయంత్రం భక్తులతో కలిసి గ్రామోత్సవం చేపట్టారు. జలధివాసం, క్షీరాధివాసం, స్నపన గణపతిపూజ, నిత్యవిధుల సోమనాథ పూజ, యాగియాగేశ్వరపూజ, యాగశాలార్చన నిర్వహించారు. రాత్రి పుష్పాధివాసం, ధనాధివాసం, శయ్యాధివాసం, చతుర్వేద స్వస్తి పారాయణ, దర్బారుసేవా, నీరాజనం చేశారు. ఆలయ ధర్మకర్త శ్రీరాములు పాల్గొన్నారు.

అన్నదానం

నగరి : పట్టణంలోని అయ్యప్పస్వామి ఆలయంలో బుధవారం భక్తులకు అన్నదానం చేశారు. స్వామివారి జన్మనక్షత్రమైన ఉత్తరా నక్షత్ర పూజలు వైభవంగా నిర్వహించారు. అయ్యప్ప భజనలు, అర్చన చేశారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి, భజనల్లో పాల్గొన్నారు. దీంతో ఆలయంలో పండగ వాతావరణం నెలకొంది. కన్నప్ప అన్నదానానికి ఉభయకర్తగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో గురుస్వామి మురళి, భక్తులు మునస్వామి, రమేష్ బాబు పాల్గొన్నారు.

తక్కువ ఖర్చుతో అధిక ఆదాయం



సమావేశంలో మాట్లాడుతున్న దివ్య

ఏర్పేడు: వ్యవసాయ సాగులో తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆదాయాన్ని పెంచుకోవచ్చని రాస్ కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త దివ్య అన్నారు. బుధవారం మండలంలోని పాపానాయుడుపేట రాస్ మహిళాభారతి కార్యాలయంలో రైతులతో సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ వ్యవసాయంలో డ్రమ్‌సీడర్ విధానంతో తక్కువ ఖర్చు, కూలీలు, నీటి ఆదా చేసుకోవచ్చని సూచించారు. కాంప్లెక్స్ ఎరువుల వాడకంతో భూసారం తగ్గుతుందన్నారు. సేంద్రియ ఎరువుల వాడకంతో భూసారాన్ని పెంచుకోవచ్చన్నారు. భారతీయ నైపుణ్యాభివృద్ధి సంస్థ సహకారంతో రాస్ కృషి విజ్ఞాన కేంద్రంలో ఆధునిక పద్ధతుల్లో సాగుపై 25 రోజుల పాటు శిక్షణ జరుగుతుందన్నారు. పుట్టగొడుగులు, పెరటి కోళ్ల పెంపకం, సేంద్రియ విధానంలో కూరగాయల సాగుపై అవగాహన కల్పించారు. రైతులు ఒకే పంట కాకుండా పంట మార్పిడి చేయాలన్నారు. కార్యక్రమంలో రాస్ మహిళా భారతి ప్రాజెక్ట్ అధికారి బాలాజీరెడ్డి, సిబ్బంది పార్థసారథి, గిరిప్రసాద్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పరామర్శ



బుజ్జమ్మ చిత్రపటం వద్ద శ్రద్ధాంజలి ఘటిస్తున్న ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం

వరదయ్యపాళెం: నియోజకవర్గ సేవాదళ్ కన్వీనర్ మరదవాడకు చెందిన శివ యాదవ్ పెద్దమ్మ వి.బుజ్జమ్మ ఇటీవల మరణించింది. మరదవాడలో బుధవారం ఆమె కర్మక్రియలు నిర్వహించారు. ఇందులో ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పాల్గొని బుజ్జమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. పార్టీ మండల కన్వీనర్ నాయుడు దయాకర్‌రెడ్డి, మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితులు దామోదర్‌రెడ్డి, మాజీ సర్పంచులు తిలక్‌బాబు, సీఎల్ఎస్‌పల్లి సర్పంచ్ దుడ్డు వేణు, పృథ్వీ రవి పాల్గొన్నారు.

రాష్ట్రంలో పెట్టుబడులకు అనుకూలం

సత్యవేడు: దేశంలో అత్యంత ఆకర్షణీయమైన పెట్టుబడి కేంద్రంగా రాష్ట్రాన్ని సీఎం వైఎస్.జగన్‌మోహన్ రెడ్డి తీర్చిదిద్దారని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం తెలిపారు. ఆయన బుధవారం రాత్రి మీడియాతో మాట్లాడారు. విశాఖలో నిర్వహించిన గ్లోబల్ ఇన్వెస్టర్ సమ్మిట్ సీఎం దార్శనికతకు నిదర్శనమన్నారు. 352 అవగాహన ఒప్పందాలపై సంతకాలు చేయడంతో రూ.13 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని తెలిపారు. దాదాపు ఆరు లక్షల ఉద్యోగాల కల్పన సాధ్యమవుతుందన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ కే.సుశీల్ కుమార్ రెడ్డి, సురుటపల్లి ఆలయ చైర్మన్ ఏవీఎం బాలాజీ రెడ్డి, మాస్టర్ స్కూల్ చైర్మన్ కే.చంద్రశేఖర్ రెడ్డి, సోమశేఖర్ పాల్గొన్నారు.

భక్తుడికి నగదు అప్పగింత



చంద్రగిరి: స్వామివారి దర్శనం కోసం వచ్చి నగదు, పర్సు ఇతర వస్తువులను పోగొట్టుకున్న భక్తుడికి విజిలెన్స్ అధికారులు బుధవారం అప్పగించారు. హైదరాబాద్‌కు చెందిన జలగం వినోద్‌కుమార్ బుధవారం కుటుంబ సభ్యులతో కలిసి కల్యాణ వెంకటేశ్వర స్వామి దర్శనం కోసం వచ్చారు. ఆలయంలో పర్సు పోగొట్టుకున్నాడు. అక్కడ విధులు నిర్వహిస్తున్న శ్రీవారి సేవకులు పర్సును గమనించి సూపరింటెండెంట్ చెంగల్రాయులు, జమేదారు చిరంజీవులుకు అందజేశారు. వారు ఆధార్, పాన్ కార్డు ఆధారంగా భక్తుడి వివరాలు తెలుసుకుని రప్పించి పర్సులోని రూ.3,200 నగదు పాన్ కార్డు, ఆధార్ కార్డులను టెంపుల్ ఇన్‌స్పెక్టర్ కిరణ్‌కుమార్ రెడ్డి సమక్షంలో తిరిగి అప్పగించారు.

హోరాహోరీగా షటిల్ బ్యాడ్మింటన్ పోటీలు

తిరుపతి కల్చరల్: గోవిందరాజ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం ఎస్‌జీఎస్ ఆర్ట్స్ కళాశాల ఆవరణలో షటిల్ బ్యాడ్మింటన్ పోటీలు హోరాహోరీగా సాగాయి. సీనియర్స్ ఏబీ విభాగంలో విజేతలుగా జె.సాయి ప్రసాద్, టి.గురుమూర్తి, రన్నర్స్‌గా సి.రంజిత్‌కుమార్, ఆర్‌సీ.రెడ్డి, బీ విభాగంలో విజేతలుగా ఎ.ఢిల్లీ, ఎం.చంద్రశేఖర్, రన్నర్స్‌గా ఎస్.రానేష్, ఆర్‌వీ.సతీష్ నిలిచారు. వారికి అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రెడ్డివారి ప్రభాకర్‌రెడ్డి, కె.భాస్కర్‌రెడ్డి బహుమతులు అందజేశారు. బహుమతులు వితరణ చేసిన చిల్లీస్ రెస్టారెంట్ అధినేత అంజి, సత్యభామ డెకార్స్ అధినేత రామమూర్తిరెడ్డి, అమ్మవారి పెయింట్స్ అధినేత జీఎం.సురేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు.